# నినాదం

నిఖార్సైన జర్నలిజం

కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - పెద్దపల్లి | బుధవారం, 12 ఆగస్టు 2026




## ఘనంగా నినాదం దినపత్రిక

# 23వ వార్షికోత్సవ వేడుకలు

### ప్రజా సమస్యలే ఎజెండాగా.. ప్రజల గొంతుకగా నినాదం ప్రస్థానం

### 23 ఏళ్లుగా నిష్పక్షపాత జర్నలిజం.. పాఠకుల ఆదరణే నినాదం బలం

మెట్‌పల్లి ఆగస్ట్ 11 : (నినాదం):ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ.. ప్రజల పక్షాన నిలుస్తూ 23 ఏళ్లుగా నినాదం దినపత్రిక కొనసాగిస్తున్న ప్రస్థానం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. నినాదం దినపత్రిక 23వ వార్షికోత్సవ వేడుకలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నినాదం దినపత్రిక అందిస్తున్న సేవలను వక్తలు కొనియాడారు. 23 ఏళ్లుగా పత్రికా రంగంలో ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ నినాదం కొనసాగుతున్న తీరుఅభినందనీయమన్నారు.

02




## సకాలంలో రేషన్ సరఫరాకు..

## ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఏర్పాటు చేయాలి



02

బిక్కనూరు,ఆగస్టు 11 (నినాదం):నెలలో 1వ తేదీ దాటి 11వ తేదీ వచ్చినప్పటికీ బిక్కనూరు మండలంలోని పలు గ్రామాల్లోని రేషన్ దుకాణాలకు బియ్యం పూర్తిస్థాయిలో చేరలేదని సమాచారం. దీంతో కొన్ని గ్రామాల్లో రేషన్ సరుకుల కోసం లబ్ధిదారులు పొరుగు గ్రామాల్లోని రేషన్ దుకాణాలను ఆశ్రయి స్తున్నట్లు సమాచారం. కొన్ని గ్రామాల్లో రెండు నెలల కోటా మాత్రమే అందినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం బిక్కనూరు, రాజంపేట, దోమకొండ, బీబీ పేట నాలుగు మండలాలకు కలిపి ఒకే ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఉండటంతో బియ్యం సరఫరాలో జాప్యం జరుగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నాలుగు మండలాలకు ఒకే కేంద్రం నుంచి బియ్యం సరఫరా చేయడం వల్ల రవాణా, పంపిణీ ప్రక్రియలో ఆలస్యం జరుగుతోందని వారు పేర్కొంటున్నారు. గతంలో బిక్కనూరు, రాజంపేట మండలాలకు కలిపి బిక్కనూరులోనే ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఉండేదని, అదే విధానాన్ని పునరుద్ధరించి బిక్కనూరులో ప్రత్యేకంగా ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఏర్పాటు చేస్తే రేషన్ బియ్యం సరఫరా మరింత వేగంగా, సులభంగా జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల బిక్కనూరు, రాజంపేట మండలాల రేషన్ దుకాణాలకు సకాలంలో బియ్యం చేరడంతో పాటు లబ్ధిదారులకు కూడా ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు అండగా..

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



బిక్కనూరు, ఆగస్టు11(నినాదం):బిక్కనూరు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 39 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంవారి కుటుంబాలకు ఎంతో ఉపయోగక రంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్, పొన్నాల రంజిత్, లక్ష్మీదేవునిపల్లి సర్పంచ్ లింగారెడ్డి, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, యాదగిరి గౌడ్, ఏక్ నాథ్, పవన్, రామచంద్రం, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ట్రాన్స్‌ఫార్మర్ చోరీలపై

## అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ అనిల్



భిక్కనూరు, ఆగస్టు 11 (నినాదం) :మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ కాయిల్స్, వైండింగ్స్ చోరీలు జరుగు తున్న నేపథ్యంలో రైతులు, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎస్. అనిల్ సూచించారు. పొలాలు, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అను మానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వాలని కోరారు.రైతులు ట్రాన్స్‌ఫార్మర్లకు యాంటీ-థెఫ్ట్ లా కింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకో వడంతో పాటు, వీలైనచోట వెల్డింగ్ చేయించి భద్రత కల్పించు కోవాలని సూచించారు. అనుమానితులను స్వయంగా ఎదుర్కోవద్దని, పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ అనిల్ తెలిపారు.

# చిన్నారుల చిరునవ్వుల మధ్య సుభాషన్న జన్మదిన వేడుకలు

### 120 మంది క్యాన్సర్ బాధిత చిన్నారులకు పండ్లు, పౌష్టికాహారం పంపిణీ

భిక్కనూర్ , ఆగస్టు 11 ( నినాదం ):సుభాషన్న గారి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్య క్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ లకిడికపూల్‌లోని ఏం ఎన్ జె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ఢ స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూషన్లో చికిత్స పొందుతున్న 120 మంది చిన్నారి క్యాన్సర్ రోగులకు పండ్లు, పౌష్టికాహారాన్ని అందజేశారు. సుభాషన్న గారి వీరాభిమాని కరాటే మహిపాల్ మిత్ర బృందం, కల్యాణి అక్క ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆప్యాయంగా నిర్వహిం చారు. చిన్నారుల ఆరోగ్యం, వారి ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్ర మాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహక రించిన మహిపాల్, మల్లేష్, కల్యా ణి, లక్ష్మీపతి, మోహన్ గౌడ్, జాల రాజు, సందీప్ రెడ్డి, భరత్ రెడ్డి, శ్రీశైలంతో పాటు ఏం ఎన్ జె ఆసుపత్రి సిబ్బందికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సుభాషన్న జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, అవసరంలో ఉన్న చిన్నారులకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమంగా నిర్వహించడం పట్ల పలువురు అభినందించారు. చిన్నారుల ముఖాల్లో కనిపించిన చిరునవ్వులు ఈ జన్మదిన వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. "సేవే గొప్ప సంబరం... చిన్నారుల చిరునవ్వే సుభాషన్న



గారికి అందించిన అపూర్వమైన



జన్మదిన కానుక" అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# సేవా కార్యక్రమాలతో సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



భిక్నూర్, ఆగస్టు 11 (నినాదం): ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత, ఎస్.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలను భిక్నూర్ మండలంలో ఎస్.ఆర్. ఫౌండేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని భిక్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం భిక్నూర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సుభాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న సుభాష్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. భవిష్యత్‌లోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ మండల ఎస్.ఆర్. ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



# బిక్కనూర్ ఫోటో , వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లింబాద్రి



**బిక్కనూర్, ఆగస్టు 11 ( నినాదం ):** బిక్కనూర్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఉప్పరి లిం బాద్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన అసోసి యేషన్ సమావేశంలో సభ్యులంతా ఏకాభిప్రాయంతో లింబాద్రిని అధ్య క్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఉప్పరి లిం బాద్రి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఫోటో, వీడియో గ్రా ఫర్ల సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని పనిచేస్తానని, సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ రంగంలో పనిచేస్తున్న వారికి పరస్పర సహ కారం, ఐక్యత, సంక్షేమం కోసం అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేసెవిలిపారు. సభ్యుల హక్కులు, వృత్తిపరమైన సమస్యలు, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పా రు.నూ తన అధ్యక్షుడిగా ఉప్పరి లింబాద్రి ఎన్నిక కావడంతో అసోసి యేషన్ సభ్యులు, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు ఆయనకు శుభాకాం క్షలు తెలి పారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు నూతన అధ్యక్షుడిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.



# సకాలంలో రేషన్ సరఫరాకు.. ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి

లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా పెండింగ్‌లో ఉన్న బియ్యం కోటాను వెంటనే సరఫరా చేయడంతో పాటు, ప్రతి నెలా సకాలంలో రేషన్ దుకాణాలకు బియ్యం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. బిక్కనూరులో ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఏర్పాటు చేసే అంశాన్ని అధికారులు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు సైతం అభిప్రాయ పడుతున్నారు. మరోవైపు, ఈ నెల రేషన్ సరుకులు పొందేందుకు లబ్ధిదారులకు ఉన్న గడువును గతంలో ఉన్న 15వ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు పొడిగించినట్లు సమాచారం.

# సభ్యుల సహకారంతోనే సంఘాల అభివృద్ధి

### గొర్రెల పెంపకం దారుల సంక్షేమానికి కృషి చేస్తా...
### జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్



కరీంనగర్, ఆగస్టు11(నినాదం)కరీంనగర్: సభ్యుల పరస్పర సహకారంతోనే సహకార సంఘాలు బలోపేతం అవుతాయని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లాయూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ అన్నారు. మొగ్దుంపూర్ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంఘం అధ్యక్షుడు బండి మల్లయ్య యాదవ్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్, వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ, డైరెక్టర్లు కాల్వ సురేష్ యాదవ్, జిల్లెల్ల పరశురాములు యాదవ్, సందవేని ప్రసాద్ యాదవ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేశం యాదవ్ మాట్లాడుతూ, సంఘాల బలోపేతానికి సభ్యుల సహకారం ఎంతో అవసరమన్నారు. యాదవ, కురుమ సోదరులు, సహకార సంఘాల సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గతంలో జిల్లా యూనియన్ నుంచి రుణాలు పొందిన సభ్యులపై వడ్డీ భారాన్ని తగ్గించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘాల అభివృద్ధిలో భాగంగా జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో త్వరలోనే ఔషధ దుకాణం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో సహకార సంఘం మహాసభ నిర్వహించి సభ్యులందరినీ కలుసుకుంటానన్నారు. సభ్యులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని మల్లేశం యాదవ్ తెలిపారు.

# ఘనంగా నినాదం దినపత్రిక 23వ వార్షికోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి

**ప్రజల సమస్యలకు పెద్దపీట..**

నినాదం దినపత్రిక 23 ఏళ్లుగా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువస్తూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ.. సమాజంలోని వివిధ వర్గాల సమస్యలకు వేదికగా నిలుస్తోందన్నారు. ప్రజల సమస్యలే ప్రధాన ఎజెండాగా వార్తలను ప్రచురిస్తూ బాధితుల గొంతుకగా నిలిచిందని పేర్కొన్నారు. నిష్పక్షపాత, వాస్తవ ఆధారిత వార్తలను అందిస్తూ పాఠకుల విశ్వాసాన్ని చూరగొందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిజంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుంటూ నినాదం ముందుకు సాగడం అభినందనీయమన్నారు.

**నాలుగో స్తంభానికి బలమైన వేదిక**

ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభంగా కీలక పాత్ర పోషిస్తుందని వక్తలు అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయుల కృషి ఎంతో ముఖ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న సమస్యల నుంచి రాష్ట్ర స్థాయి ప్రజా సమస్యల వరకు వెలుగులోకి తీసుకురావడంలో నినాదం పాత్రికేయులు చేస్తున్న కృషిని అభినందించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

**మరింత బలంగా.. మరింత ముందుకు**

23 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న నినాదం దినపత్రిక భవిష్యత్‌లో మరింత విస్తృతంగా ప్రజల సమస్యలను ప్రతిబింబించాలని వక్తలు ఆకాంక్షించారు. డిజిటల్ మీడియా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లోనూ విశ్వసనీయమైన సమాచారాన్ని పాఠకులకు అందిస్తూ నినాదం మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని కొనసాగించాలని సూచించారు.

**ఘనంగా వార్షికోత్సవ వేడుకలు**

వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు హాజరై నినాదం దినపత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. పత్రిక మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

**ప్రజల నమ్మకమే మా బలం: సీఈవో మోహన్ పూసల**

నినాదం దినపత్రిక సీఈవో మోహన్ పూసల మాట్లాడుతూ.. 23 ఏళ్లుగా పాఠకులు, పాత్రికేయ మిత్రులు అందిస్తున్న ఆదరణ, సహకారంతో నినాదం దినపత్రిక నిరంతరంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు సమాజానికి ఉపయోగపడే వార్తలను అందించడమే నినాదం ప్రధాన లక్ష్యమన్నారు. పత్రికా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ప్రింట్, డిజిటల్ వేదికల ద్వారా మరింత విస్తృతంగా పాఠకులకు చేరువవుతున్నామని తెలిపారు.
నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా వార్తలను అందించడంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని కాపాడుకోవడం, పాత్రికేయుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం, యువ పాత్రికేయులను ప్రోత్సహించడం తమ ముందున్న ముఖ్య లక్ష్యాలని పేర్కొన్నారు. 23 ఏళ్లుగా నినాదం ప్రస్థానంలో భాగస్వాములైన పాఠకులు, పాత్రికేయులు, సిబ్బంది, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో మరింత బలంగా ప్రజల పక్షాన నినాదం పనిచేస్తుందని అన్నారు.

**ప్రజల పక్షాన నినాదం:ఎడిటర్ బిజిగిరి శ్రీనివాస్**

నినాదం దినపత్రిక ఎడిటర్ బిజిగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 23 ఏళ్లుగా పాఠకుల ఆదరణ, పాత్రికేయుల సహకారంతో నినాదం దినపత్రిక నిరంతరంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇస్తూ బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని కొనసాగిస్తామని తెలిపారు. పత్రిక అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**జగిత్యాల జిల్లా బృందం హాజరు**

కార్యక్రమంలో వివిధ జిల్లాల బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా పాత్రికేయ బృందం తరఫున మల్యాల మండల సీనియర్ రిపోర్టర్ ఈశ్వర్, మహమ్మద్ వసీం, మల్లాపూర్ రిపోర్టర్ మధుకర్ తదితరులు హాజరయ్యారు.
నినాదం దినపత్రిక సిబ్బంది, పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. పలు జిల్లాల నుంచి తరలివచ్చిన పాత్రికేయులు, పాఠకులతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. 23వ వార్షికోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.